సాక్షి తిరుపతి

ఆదివారం । 8 । జనవరి । 2023



బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.57,710
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,155
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.70,400
రిటైల్ వెండి గ్రాము రూ.72.40



శిల్పంగా మెరిసి..
దైవంగా కొలిచి..

- వివరాలు III లో▸



వైభవంగా శ్రీవారి కల్యాణం

రాపూరు: పెంచలకోనలో శనివారం దేవదేవేరుల కల్యాణం వైభవంగా జరిగింది. శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు.

న్యూస్‌రీల్

గ్రూప్-1 పరీక్షకు పటిష్ట భద్రత



మాట్లాడుతున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

తిరుపతి క్రైమ్: గ్రూప్-1 పరీక్షకు పటిష్ట భద్రత చేపట్టినట్టు ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగబోయే గ్రూప్-1 పరీక్షకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నగరంలోని 14 సెంటర్లలో పరీక్ష ఉంటుందని, పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్‌ఫోన్ షాపులు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మూసివేస్తామన్నారు. పరీక్షల కోసం ఇద్దరు డీఎస్పీలు, పది మంది సీఐలు, 14 ఎస్‌ఐలతో పాటు వంద మంది స్పెషల్ పార్టీలను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు.

జల్లికట్టుకు అనుమతి లేదు

తిరుపతి క్రైం : తిరుపతి జిల్లాలో జల్లికట్టుకు అనుమతులు లేవని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జల్లికట్టు పేరుతో ఎలాంటి పోటీలు నిర్వహించరాదని, అనుకోని సంఘటనలు చోటు చేసుకుంటే నిర్వాహకులే పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. జల్లికట్టు నిర్వహించే గ్రామాలకు ఇప్పటికే నోటీసులు కూడా జారీ చేశామన్నారు. చంద్రగిరిలో జరిగిన జల్లికట్టు నిర్వాహకులపై కేసు నమోదు చేశామని చెప్పారు.

ఎంతో సంతోషంగా ఉంది



మాది బుచ్చినాయుడు కండ్రిగ మండలం, పుత్తేరి గ్రామం. నాపేరు సీ.గిరిరెడ్డి. పంట ఒబ్బిడి అయిన వెంటనే ధాన్యానికి ధర ఉండదు. కొంత కాలంపాటు నిల్వ చేసుకుంటే గిట్టుబాటు ధర వస్తుంది. కానీ సరైన గోదాములు లేక కల్లాల్లోనే వచ్చినకాడికి చాలనుకుని ధాన్యాన్ని అమ్మేసేవాళ్లం. మా బాధలు చూసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గోదాముల నిర్మాణానికి పూనుకున్నారు. ఇక మాకు ఏ దిగులూ ఉండదు. ఎంతో సంతోషంగా ఉంది.

సరైన నిర్ణయం



నాపేరు భవాజన్. మాది చంద్రగిరి నియోజకవర్గం, చిన్నగొట్టిగల్లు గ్రామం. మా గ్రామంలో 90 శాతం మంది రైతులకు పంటను నిల్వచేసుకునే స్థోమత లేదు. ఒబ్బిళ్లయిన వెంటనే ధాన్యం అమ్మేస్తున్నారు. సరైన ధరలేక అప్పులపాలవుతున్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మేము ఎంతకాలమైనా ధాన్యం నిల్వ చేసుకోవడానికి వీలుగా గ్రామాల్లోనే గోదాములు నిర్మిస్తోంది. వీటి వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరం చేకూరుతుంది. ముఖ్యమంత్రికి వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు.

బాధలు తీరుస్తూ.. ధాన్యాన్ని రక్షిస్తూ..!



ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ చేసుకోలేని పరిస్థితి. పంట చేతికొచ్చిన వెంటనే ఒకటికి సగానికి తెగనమ్మాల్సిన దుస్థితి. ప్రకృతి వైపరీత్యాల నుంచి ధాన్యాన్ని కాపాడుకోలేక.. నిల్వ చేసుకునేందుకు ఆస్కారం లేక కుమిలిపోవాల్సిన దీనస్థితి. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గిట్టుబాటు ధర వచ్చే వరకు ధాన్యం నిల్వ చేసుకునేలా జిల్లాలో 59 గోదాములు నిర్మిస్తోంది. ఈ ఏడాది మార్చినాటికి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు ముమ్మరం చేసింది. దీనిపై రైతాంగం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తోంది.

- జిల్లాకు 59 గోదాములు
- 31వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మాణాలు
- ఎంపీఎఫ్‌సీలతో బహుళ ప్రయోజనాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

తిరుపతి అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకోవడానికి గోదాముల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఏపీ అగ్రీ ఇన్‌ఫ్రా నిధులతో జిల్లా వ్యాప్తంగా 59 గోదాములను నిర్మిస్తోంది. ఇవి రైతులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. పండించిన పంటను నిల్వచేసుకోవడంతోపాటు సాగుకు అవసరమైన ఎరువులు, పనిముట్లు, దాణా తదితరాలు నిల్వ చేసుకునేలా ఏర్పాట్లు చేపడుతోంది.

జిల్లాలో సాగు వివరాలు

వరి - 2.2 లక్షల ఎకరాలు
సరాసరి 7 లక్షల టన్నుల దిగుబడి
ఉద్యాన పంటలు- లక్ష ఎకరాలు
దిగుబడి - 3 లక్షల టన్నులు

జిల్లాలో 37 మార్కెటింగ్ గోదాములు

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఇప్పటికే జిల్లాలో 37 గోదాములున్నాయి. వీటి ద్వారా 34,300 మెట్రిక్ టన్నుల వరిధాన్యంతోపాటు వివిధ వస్తువులను నిల్వచేసుకుంటున్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ఎంపీఎఫ్‌సీ గోదాములతో కలిపి మొత్తంగా 65,300 టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

రూ.24.65 కోట్లు మంజూరు

- జిల్లా ఫేజ్-1లో 30, ఫేజ్-2లో 29 మొత్తం 59 గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం రూ.24.65 కోట్లు కేటాయించింది.
- వీటిలో 1000, 03,500 మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకు గోదాములు 56 ఉన్నాయి.
- వీటి ద్వారా 31వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసుకోవచ్చు.
- 500 మెట్రిక్ టన్నుల గోదాములను 32 సెంట్ల విస్తీర్ణంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు.
- 1000 మెట్రిక్ టన్నుల గోదాములను 50 సెంట్ల విస్తీర్ణంలో రూ.75 లక్షలు ఖర్చుచేస్తున్నారు.
- 50శాతం గోదాముల నిర్మాణ పనులు తుది దశకు చేరాయి.
- మార్చి 31 నాటికి 100శాతం గోదాములను పూర్తి చేయనున్నారు.

జిల్లా సమాచారం

కొత్తగా ఎంపీఎఫ్‌సీ గోదాములు 59	సామర్థ్యం 31 వేల మెట్రిక్ టన్నులు
పాతవి వ్యవసాయ మార్కెట్ కమిటీలు 12	ఆ కమిటీల్లో గోదాములు 37
వీటి సామర్థ్యం 34,300 మెట్రిక్ టన్నులు	
ఏపీసీడ్స్ ద్వారా ధాన్యం సేకరణ 65 వేల మెట్రిక్ టన్నులు	
ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు 49 వేల మెట్రిక్ టన్నులు	

రైతులకు ప్రాధాన్యం



మల్టీ పర్పస్ ఫెసిలిటేట్ గోదాములు(ఎంపీఎఫ్‌సీ)బాధ్యతను ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ప్రభుత్వం అప్పగించింది. పనులు పూర్తయిన వెంటనే గోదాములను స్వాధీనం చేసుకుంటాం. ధాన్యంతోపాటు వ్యవసాయానికి ఉపయోగపడే అన్ని రకాల వస్తువులు నిల్వచేసుకునే విధంగా చర్యలు చేపడుతున్నాం. వీటిని రైతులకు ఇవ్వడం జరుగుతుంది.

-ఉమాదేవి, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం జిల్లా అధికారి

శరవేగంగా గోదాముల నిర్మాణం



రైతులు పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి జిల్లాకు కొత్తగా 59 గోదాములు మంజూరయ్యాయి. అవసరమైన మేరకు మూడో దశలోనూ గోదాములు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రస్తుతం రెండు దశల్లో మంజూరైన గోదాముల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. వచ్చే సీజన్ నాటిని వీటిని అందుబాటులోకి తీసుకొస్తాం.

-కే.వెంకటరమణారెడ్డి, కలెక్టర్

మార్చి నెలాఖరుకు పనులు పూర్తి



గోదాముల నిర్మాణ పనులను ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కార్యాచరణ రూపొందించుకున్నాం. ఫేజ్-1లో 30 గోదాములకు స్థల సేకరణతోపాటు టెండర్లు పూర్తి కావడంతో పనులు తుది దశకు చేరాయి. ఫేజ్-2లో 29 గోదాములు మంజూరు చేశారు. వాటికి స్థల సేకరణ జరుగుతోంది. త్వరలో టెండర్లు ఆహ్వానిస్తాం. అనంతరం పనులు ప్రారంభం చేస్తాం.

-హరినారాయణరెడ్డి, డీఈఈ మార్కెటింగ్‌శాఖ, తిరుపతి జిల్లా

సంబంధం లేకపోయినా విమర్శలా?

'నా తోపాటు నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేకపోయినా టీడీపీ అధినేతతోపాటు మరికొందరు నేతలు మమ్మల్ని విమర్శిస్తున్నారు. చంద్రబాబునాయుడు కావాలనే నన్ను టార్గెట్ చేసుకుని మాట్లాడుతున్నారు. మూడు రోజుల కుప్పం పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలను విస్మరించి నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. శాంతియుతంగా సాగుతున్న పుంగనూరులో ఏదో జరిగిపోతోందని ఎల్లోమీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తూ బురదజల్లుతున్నారు. యూనివర్సిటీ ఎన్నికల నుంచి చంద్రబాబు మనస్తత్వం తెలుసు. ప్రజలు గుణపాఠం చెబుతున్నా ఆయనలో మార్పురావడం లేదు' అని మంత్రి పెద్దిరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం సోమల పల్లెబాటలో ఆయన మాట్లాడారు.



సోమల మండలం, కందూరులో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- కావాలనే టార్గెట్ చేస్తున్నారు
- యూనివర్సిటీ స్థాయి నుంచి చూస్తున్నా..
- బాబు మనస్తత్వం మారలేదు
- సోమల పల్లెబాటలో మంత్రి పెద్దిరెడ్డి ధ్వజం

సోమల: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శలపై రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భగనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించారు. ఆయన కావాలనే పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం సోమల మండలంలోని కందూరు, వల్లిగట్ల, కామిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లోని 38 గ్రామాల్లో మంత్రి పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు అడుగడుగునా ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ క్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. బాలప్పగారిపల్లెలో బీసీ కమ్యూనిటీ భవనం, పాతూరులో సచివాలయ భవనంతోపాటు కందూరులో ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఆవులపల్లె వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయితే తాగు, సాగునీటి ఇబ్బందులు ఉండవన్నారు.

ఊహించని రీతిలో అభివృద్ధి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గాన్ని ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

సోమలలో ముగిసిన పల్లెబాట

మండలంలో నాలుగు రోజులుగా నిర్వహించిన పల్లెబాట కార్యక్రమం శనివారం ముగిసింది. నాలుగు రోజులుగా 164 గ్రామాల్లో పల్లెబాట సాగింది. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ ఈశ్వరయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు నాగేశ్వరరావు, అమాసమోహన్, ఆకుల గజేంద్ర, పార్టీ అధ్యక్షుడు గంగాధర్, పార్టీ సంయుక్త కార్యదర్శి రవీంద్రరెడ్డి, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ ప్రభాకర్, సయ్యద్‌బాషా, కోఆప్షన్ మెంబరు మస్తాన్ సాహెబ్, నేతలు పాల్గొన్నారు.

40 ఏళ్లలో చేయలేని అభివృద్ధి మూడేళ్లలో చేశాం

చౌడేపల్లె: నలభై ఏళ్లలో చేయలేని అభివృద్ధిని పుంగనూరు నియోజకవర్గంలో మూడేళ్లలో చేశామని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. కందూరులో ఆయన మీడియాతో మాటాడారు. ఓ కుటుంబం ముప్పై ఏళ్లపాటు పాలించినదని, వాళ్లు ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.



వల్లిగట్లలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

గెలుపే లక్ష్యం.. సంక్షేమమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి

- రీజనల్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి

గూడూరు: రానున్న ఎన్నికల్లో తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు సామాన్య కార్యకర్త నుంచి నాయకుల వరకు సిద్ధంగా ఉండాలని రీజనల్ కో-ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి దిశానిర్దేశం చేశారు. స్థానిక పీవీఆర్ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన గూడూరు నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం బాలినేని మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. వీటిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేలా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతోపాటు ఇటీవల కాలంలో మంత్రులు, ఎమ్మెల్యేలు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నో సర్వేలు నిర్వహిస్తున్నారని, గెలుపు గుర్రాలకే సీటు ఇస్తారని తెలిపారు. గూడూరు నియోజవకర్గం నుంచి రాష్ట్ర స్థాయిలో ఎక్కువ మందికి నామినేటెడ్ పదవులు ఇవ్వడం చూస్తేంటే సీఎంకు నియోజకవర్గంపై ఎంత అభిమానం ఉందో తెలుస్తుందన్నారు.

మళ్లీ గెలిపిద్దాం

తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థులను గెలిపించి సీఎం జగన్ మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. ప్రతి కార్యకర్త వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండో పర్యాయం సీఎంగా చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందన్నారు. గూడూరు నియోజకవర్గ పరిశీలకులు ముక్కాల ద్వారకనాథ్ మాట్లాడుతూ నియోజవకర్గంలోని అన్ని మండలాల్లో కార్యకర్తలు, అభిమానులు, నాయకులతో కలిసి సమన్వయం చేసుకుంటూ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కొడవలూరు ధనుంజయరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళీధర్, మీడియా అధికార ప్రతినిధి కనుమూరు రవిచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, సంయుక్త కార్యదర్శులు కోడూరు కల్పలత, నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, గూడూరు జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, ఎంపీపీ బూదూరు గురవయ్య, గూడూరు పట్టణ, రూరల్, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల పార్టీ కన్వీనర్లు, పలువురు జెడ్పీటీసీలు పాల్గొన్నారు.



హాజరైన కార్యకర్తలు, అభిమానులు, నేతలు

'షో'లొద్దు బాబూ..!

- కుప్పంలో అనుమతి లేకుండా చంద్రబాబు పర్యటన
- అన్ని పార్టీలకు జీఓ వర్తిస్తుంది
- ఎంపీ మిథున్‌రెడ్డి వెల్లడి



పుంగనూరు: జీవోలను వక్రీకరిస్తూ షోలతో ప్రజాదరణ పొందలేరని, నటించేవారికి గుణపాఠం తప్పదని ఎంపీ మిథున్‌రెడ్డి హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోలో సభలు, సమావేశాలను నిషేధించలేదని, వాటికి పోలీసుల అనుమతి తప్పనిసరి చేస్తూ జీవో విడుదల చేశారని, ఇది అన్ని పార్టీలకు వర్తిస్తుందని చెప్పారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చంద్రబాబు పర్యటనలో పేద ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు రాజకీయ లబ్ధికోసం డ్రామాలాడడం, నోరుపారేసుకోవడం ఆయన అవివేకానికి నిదర్శమని చెప్పారు. ఎమ్మెల్సీ భరత్, ఎమ్మెల్యే జంగాలపల్లె శ్రీనివాసులు, ఏపీఐఐసీ చైర్మన్ షమీమ్‌అస్లాం, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ విజయానందరెడ్డి, డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ MuraliCars:I20-13,11,Swift-13,11,10,09, DIZAIR-10,Vista-12,11,10,EECO-12,11, ALTO-08,Bolero-12,IndigoCS-09,08, Maruti 800-08,05.0877-2239079, 9849244563.

Education

■10th, ఇంటర్ Pass గల Govt బోర్డ్ వారి కోర్సులు, పై చదువులకు, ప్రమోషన్స్‌కి అర్హులు. Exams April - 23. సంప్ర : 85507 00118

COACHING

■ 6,7 తరగతుల నుండి IIT, Medical, IAS లకు Separate గా ప్రతిరోజు 2గంటలు కోచింగ్ ఇవ్వబడును. హాస్టల్ వసతి కలదు, సెల్ : 8179467247.

DIRECT FINAL YEAR

■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION

■ B.A, B.Com (Gen./Comp.Sci.) B.Sc (All), M.Sc (All), M.A (All), MBA, M.Sc (Comp.Sci.)Diploma (MLT, Dialysis, OTT, Radiology),B.Sc(MLT, OTT, RIT), Regular / Distance for Admission. 9494873721.

PARAMEDICAL

■పారామెడికల్‌కోర్సులు: DMLT, DPERFU, DRESPI, etc. , A.P. & తెలంగాణ, శంకరనారాయణ విద్యాసంస్థలు,R.C.రోడ్, తిరుపతి, 0877-2221999, 7382417303, 7382417404.

Real Estate

■గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాగ్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9848779955

FLAT FOR SALE

■కపిలతీర్థంకు అతి సమీపంలో తిరుపతి NGO's కాలనీలో New Appartment లో 2 BHK Flats అమ్మకానికి కలవు. (No Brokers Pls) సంప్ర: 630 461 0041.

■ Raghavendra Arcade Just Behind D.Mart (2 Min.) Karakambadi Road 1012 Sft (2BHK) & 1365 (3 BHK) East Facing 5th Floor. 9030796466, 9949497252.

■ కమర్షియల్ ఫ్లాట్ నెంబర్ 110-920 Sft ఈస్ట్‌ఫేస్-గాయత్రి టవర్స్ అపార్ట్‌మెంట్, వాసన్ కంటి ఆసుపత్రి బిల్డింగ్, తిరుపతి, సంప్ర: 8897 64 1616.

■Rs.4800, Newly Construction 2 & 3 BHK, East Facing with Wood work, Car Parking, Near Headpost Office, Tirupati, ✆ 6309976778.

LAND FOR SALE

■తిరుపతిఅవ్విలాయగుంట,పుత్తూరుమెయిన్ రోడ్డుకుశ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామిఆలయంకుకిలోమీటర్ లోపుగా పడమర ముఖంగా1.22 ఎకరా క్లియర్‌టైటిల్‌ల్యాండ్అమ్మబడును. 9849595967.

■120Acres, Converted Land Rachapalam Village, Ozili mandal, (a) Nellore District Between Gudur to Naidupet 1.5km inside to NH-16 Chennai Highway. Can use for Industrial or any other Multi Purpose Activity. 9848110543/ 8885566086.

PLOTS FOR SALE

■తిరుపతి ఏర్పేడుIIT,IISER,సిల్క్ డెవలప్ మెంట్ యూనివర్సిటీ,అడిదాస్ షూ కంపెనీ, సోమాని టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగఅవకాశాలు వస్తున్న నేషనల్ హైవేకు అనుకొనిCC/BTరోడ్స్,ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీతో తుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు. 9848024768.

■DTCP Approved 2012 Layout on Main Road, Few Prime Plots (Approximately 600 Ankanams) Outright Sale. Immediately, Backside IISER & Near IIT Yerpedu. ✆ 9741077440.

■ రేణిగుంట to అన్నాస్వామిపల్లి రోడ్డుకు తుడా ఫైనల్ అప్రూవల్ గల ఉత్తర, దక్షిణ ముఖం గల ప్లాట్లు అమ్మకానికి కలవు. 9700682151, 8919803189.

■చంద్రగిరి చిత్తూరు నేషనల్ హైవే ప్రక్కన తుడా అప్రూవ్ లేఔట్ నందు ఉత్తరం-పడమర కార్నర్ ప్లాటు (68'x50') 95అం. అమ్మకమునకు కలదు. ✆ 9703728166.

■తిరుపతి-కరకంబాడి రోడ్, వెంకటాపురం గ్రా. శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర తూర్పు ముఖం 30 అ. రోడ్, 22.5x50=31.25 అం.లు ప్లాట్ అమ్మబడును. ✆ 98481 66308.

■రంగంపేట-శ్రీ విద్యానికేతన్ కాలేజ్, సాయిబాబా గుడి దగ్గర దక్షిణ ముఖం, 33అ.రోడ్డు 24x60=40అం. ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 98481 66308.

■ పెరుమాళ్ళపల్లి గ్రామం, ఉత్తరం:33అ. రోడ్డు దక్షిణం:10 అ. సందు దారి, దక్షిణ ఆగ్నేయపు వీధి శూల శుభప్రదమైనది 44.25 అం.ల ఖాళీ ప్లాటు అమ్మబడును. నిజంగా కొనదలచినవారు సంప్ర: 9849077696.

■ పూడి రైల్వే స్టేషన్-చెన్నై హైవేకి పోవు రోడ్డులో తుడా ఫైనల్ అప్రూవ్డ్ లేఔట్‌లో ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్రదించండి సెల్: 7097288710.

PROPERTY FOR SALE

■1.Gauri Nagar -G+2(7 Flats) Building -55 anks 2.Walmart back site -50 anks. Ph: 7013445058

RENT / LEASE

■తిరుపతిలో ప్రకాశంరోడ్డు పురందరదాసు కాంప్లెక్స్ వద్ద షాపులు అద్దెకు ఇవ్వబడును. ఆఫీస్ రూములు లాయర్లు, రియల్ ఎస్టేట్, ఫైనాన్స్, కన్సల్టెన్సీ వారికి అనుకూలం. 9848543622.

TOLET

■4000 Sqft (2000Sqft Construction Area) RCC Building, Main Road, Prasanna Venkateswarapuram(Gangamambapuram) R.C.Puram (M), Suitable for Small Scale Industries, Panchayat water & Parking availabale, 15 Watts Transformer, ✆ 9000964777, 9789101233.

WANTED

■ Wanted Plot. తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాల్లో 120 to 200 అంకణములుPlot కావలెను.క్రింది ఫోన్స్‌కు సంప్రదించవలెను. 9700370552, 9515661900.

Services

కంప్యూటర్స్

■కొత్త మరియు పాత కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ తక్కువ ధరలకు అమ్మబడును. ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, IT పేయర్స్‌కి 50% ఇన్‌స్టాల్‌మెంట్స్, పాతవి అప్‌గ్రేడ్,సర్వీసింగ్, ఎక్ఛేంజి కొనబడును. S.V.కంప్యూటర్స్, తిరుపతి,8317509381.

FOR SALE

■మెడికల్ షాప్ ఇన్నర్ వుడ్ ర్యాక్స్, గ్లాస్ Rackes, గ్లాస్ డోర్, గ్లాస్ డిస్ప్లే కౌంటర్ Racks for Sale ✆ 7287978558, 9966636785

OLDAGE HOME

■ పిల్లలు, వృద్ధులు, పేషంట్లను చూసుకోవడానికి 24/7, 12గం. ఆడ, మగ కేర్ టేకర్స్ మీ ఇంటి వద్దకే పంపబడును. DR.Home Care, Tirupati, ✆ 8885025620.

■ ప్రముఖ తెలుగుతల్లి వృద్ధాశ్రమాలలో బెడ్‌పైవున్న వారిని చేర్చుకొనబడును. పనివారు కావలెను. తిరుపతి, పాకాల. సంప్రదించండి సెల్: 8297816846.

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038

HEALTH CARE



CARDIOLOGY

■డా॥ సి.వెంకటరమణ,M.D,D.M(కార్డియాలజి),ప్రముఖ గుండె వైద్య నిపుణులు,సంపూర్ణ గుండెచికిత్స,2Dఇకో,చిన్నపిల్లలగుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్,ఆంజియోప్లాస్టి,వెంటిలేటర్ సదుపాయం,24గం॥ఇంటెన్సివ్‌కేర్‌సదుపాయం. APSPDCL,గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర:వెంకటరమణ గుండె &మెటర్నిటీహాస్పిటల్,10-3-208/ఎ8/ఎ,రెడ్డి&రెడ్డి కాలని,తిరుపతి,9490109100,0877-2258183.

CHEST PHYSICIAN

■డా॥డి.తిరుమల,MD(చెస్ట్)శ్రీజగన్నాథ్‌అలెర్జీ & చెస్ట్‌హాస్పిటల్,శ్వాసకోశవ్యాధులనిపుణులు. ఆస్మా, ఆయాసం, నెమ్ము, దగ్గు, TB, కోవిడ్ సమస్యలకు సంప్ర:రెడ్డి &రెడ్డి కాలని,తిరుపతి, 9441174811.

■డా॥ ఎస్.సుబ్బారావు, MD (చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధులనిపుణులు. 24గం. అత్యవసర కేసులు. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V.అలెర్జీ & చెస్ట్ హాస్పిటల్,రెడ్డి&రెడ్డి కాలని,కళ్యాణి జ్యువలరీ వీధి,తిరుపతి, 0877-2254208, 9441486168.

DIABETOLOGIST

■ డా॥ బి.కోటేశ్వరరావు, షుగర్ వ్యాధి నిపుణులు, 5000/- ,999/- లకే పరీక్షలు చేయబడును.భవానీనగర్,ఆంజనేయస్వామిగుడిఎదురుగా,తిరుపతి,0877-2288555,2288811.

■డా॥ పి.కృష్ణప్రశాంతి, M.D., సీనియర్ ఫిజీషియన్ &షుగరు వ్యాధి నిపుణురాలు, జ్వరములు, డయాబెటిస్ (షుగర్), బి.పి, థైరాయిడ్, కాళ్ళవాపులు, దీర్ఘకాలిక వ్యాధులకు,గర్భిణీ స్త్రీలకు వచ్చు మెడికల్ వ్యాధులకు చూడబడును. హర్షితహాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

■ డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబ్ రేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటిస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

DIAGNOSTIC CENTER

■మెడిలైఫ్‌డయాగ్నొస్టిక్ సెంటర్, రెడ్డి&రెడ్డి కాలని, తిరుపతిలో అన్నిరకాల మాస్టర్‌హెల్త్‌చెకప్,డయాబెటిక్ ప్యాకేజీలు,థైరాయిడ్, లివర్, కిడ్నీ,జ్వరాలకు హార్మోన్స్, విటమిన్స్, రక్త, మూత్రపరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే, ఇసిజి,అల్ట్రాసౌండ్‌స్కాన్,2Dఇకో,బయాప్సీ,డయాబెటిక్‌ఫుట్‌పరీక్షలసదుపాయంకలవు. 9666138962.

EYE CARE CENTRE

■డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, MS (Oph),వస్తుగిరి ఐ కేర్ సెంటర్,748-ఎఫ్,తిరుమల బైపాస్‌రోడ్డు తిరుపతి. కంటి వైద్యనిపుణులచే కంటి పరీక్షలు,ఆపరేషన్లు& జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్న వారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును.వీరు(Madurai),Bangalore,Hyd,చెన్నై లో ప్రత్యేక శిక్షణపొందినారు.(Govt. Employees కు రీ ఇంబర్స్‌మెంట్ EHS/ఆరోగ్యశ్రీ ✆ 98490 12366, 2280488,సంప్రదింపులు సా. 3 to 9P.M

GASTROENTEROLOGIST

■ డా. S.హరినాథరెడ్డి, M.S, FMAS., FAIS., సీనియర్ ల్యాపరోస్కొపిక్&జనరల్‌సర్జన్,ఎండోస్కొపిస్ట్ ,కడుపునొప్పులు,అపెండిక్స్,గాల్‌బ్లాడర్ లో రాళ్ళు,హెర్నియా,హైడ్రోసీల్, థైరాయిడ్,రొమ్ముగడ్డలకు, గర్భాశయ & అండాశయ గడ్డలకు, డయాబెటిక్ ఫుట్ (పాదముల)సమస్యలన్నింటికి చికిత్స & ఆపరేషన్లు చేయబడును. హర్షిత హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2251116, 2255357, 9849184990.

NEUROLOGIST

■డా.కె.నిరంజన్‌బాబు,M.D(Med),D.M(Neuro) పక్షవాతం(Strokes),I.C.U(24hrs)ఫిట్స్(మూర్ఛ)తలనొప్పి,మైగ్రేన్,తలతిరుగుట, తిమ్మిర్లు,మెడ, నడుము,కండరాలునొప్పులు.సంప్ర: సాయినారాయణ న్యూరో&మెటర్నిటీ, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట,తిరుపతి, ✆ 9494403825.

RHEUMATOLOGY

■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి, ✆ 9391344644, 9704582045.

MISSING/ LOST

■ I, Mandadi Prasanthi W/o Ramesh, I lost my Sale Deed, Doc No. 4184/ 2021 in Tiruchanur area, Tirupati, Pls Contact: 9550698813 if found.

TOURS & TRAVELS

■కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357

Wanted

■ Nielson Project నందు చిత్తూరు మరియు తిరుపతి జిల్లాలలో సర్వే చేయుటకు 250 మంది కావలెను. Sal: 20K, ✆ 8008364846, 9177366760.

■ Monthly 15K&above Mandal Level Black Co ordinators&Village level PDOs in CTR Dist, Enterpreneurs,Grocery,Tea,Vegetable Shops, Restuarants.8500458493, 8555078749.

■ తిరుపతి తిరుచానూరు రోడ్డులోని ప్రముఖ హోటల్‌నందు పనిచేయుటకు డ్రైవర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్, బెల్ బాయ్స్ (M/F) కావలెను. 7207275555, 7207271111.

■ సౌమ్య ఏజెన్సీస్, అబ్బన్న కాలనీ, తిరుపతి నందు పనిచేయుటకు Sales man కావలెను. Qual:10th, ఇంటర్, Sal: 9,000, ✆ 9849046438, 7035939999.

■ పాఠశాల లోని ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు అన్ని సబ్జెక్టులకు టీచర్లు కావలెను. ప్రైమరీ జీ: 4,000 - 8,000, హైస్కూల్ జీ: 8,000-12,000.7569115822, 7981892672.

■ IPTV, ఇంటర్నెట్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ ఏజెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం.✆ 9494855311, 7382291906.

■ Wanted Teachers and Coordinaters Primary Salary 12K to 15K,Higher 15K to 25K, Olympiad & IIT Campus, Mangalam, Tirupati, Spot Appointments. 9492056843.

■ తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం గల స్టీవార్డ్స్ (జీ: 10K+రూం + భో.), కెప్టెన్స్(జీ.12K+ రూం +భో.), స్టోర్ కీపర్ (జీ.12K)కావలెను.7382118552, 7842660310.

■ RKC Job Mela: All types of Jobs available (Full/Part Time/Work from Home), Good Salary+Incentives, Food, Accommodation Free, 8801502343.

■ Wanted Teachers for all subjects from Grades Nursery to 10th, Sattva The School, Andhra Bank Colony, Tirupati, 9666327191, 9966054737.

■ తిరుపతి బైరాగి పట్టెడలోని NAFA BARTER Pvt Ltd కంపెనీలో పనిచేయుటకు ఆపరేషన్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: Any Degree, S:10th to 20K. ✆ 996650 9128, 824 743 7843.

■ Wanted Computer Operators, Lower Class Maths Teachers, Higher Class Maths Teachers, Tutors and Telugu Teachers. Part Time: 5 P.M to 8.30 P.M. Full time: 9 A.M to 4 P.M, 1 P.M to 8.30 P.M. Part Time 6,000 to 10,000, Full Time: 15,000 to 20,000, Qul: 10th/ Inter/Degree. Accomadation available, Dharani Institutions, Since 17years, Near West Church, Tirupati, Contact: 9701159704.

■ Wanted Receptionist (Rs.12,000), Tele Callers (Rs.12,000+Incentives, Business Development Officers (Rs.20,000+Incentives). 9000637999.

■ తిరుపతిలోని ప్రముఖ క్యాటరింగ్ సర్వీస్‌లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్,సర్వీస్ బాయ్స్, క్యాటరింగ్ సర్వీస్ బాయ్స్, సూపర్‌వైజర్స్, డ్రైవర్ కావలెను. 99495 17734.

■ తిరుపతిలోని ప్రముఖ రియల్ ఎస్టేట్‌యైన మార్స్ వెంచర్స్ నందు టెలికాలర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఇన్ సెంటివ్స్ కలవు. 7278881222.

■ Tourism పై ఆసక్తి కల్గిన MBA/ Degree యువతీ యువకులకు ఉచిత ట్రైనింగ్ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించబడును. SLV Tour's & Travels (OPC) Pvt Ltd.Tirupati, ✆ 9381575349.

■ తిరుపతిలో బిల్డింగ్ నందు పనిచేయుటకు Site Supervisors, సివిల్ ఇంజనీర్స్ కావలెను (అనుభవం గలవారు మాత్రమే), సంప్ర: 96768 47 963.

■ తిరుపతి, తిరుమలలో పనిచేయుటకు వర్కర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి సెల్: 9505388988.

■ తిరుపతిలోని ప్రముఖ డయాగ్నస్టిక్ సెంటర్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్ (Only Male) కావలెను. ✆ 94404 69718, 99631 39841.

■ Wanted Process Associates, Qual: Graduation with Typing 20 NWPM, Contact Cell: 8096730137, Mail: careers@pragonline.net

■ తిరుపతిలో మెడికల్ షాపు నందు పనిచేయుటకు అనుభవం కల్గిన (3 నుండి 5 సం.) ఫార్మాసిస్ట్ కావలెను. సంప్ర: 9059125961, 8328528372.

■ నెల్లూరు ముత్తుకూరులో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్-5, జీతం: 20,000/- & గార్డ్స్-25 మంది కావలెను. జీతం: 15,000/- వీక్లీ ఆఫ్, PF & ESI, ఉచిత నివాసం, సబ్సిడీపై మీల్స్. సంప్ర॥ ✆ 93480 53188, 70329 71555

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి: 9885524502.

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:7815811791

■ తేజ మీడియా నందు పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మండలాల వారిగా విలేకర్లు (రిపోర్టర్స్) కావలెను. 7382472349 email: tejamedia.hr@gmail.com

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టర్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059508586

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ డాక్టర్స్ ఫార్మసీ మెడికల్ స్టోర్ నందు గూడూరు & కాళహస్తి నందు పనిచేయుటకు అనుభవం గల వ్యక్తులు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రదించండి. 94947 97187, 8688772277.

■Overseas Educational Counselorsfor USA/ UK/ AUS Countries @reputed consultancy in Tirupati .Experience preferred .Salary at par with Market.For info.✆ 95059 02476

■ హైదరాబాద్ లో పొలం పని చేయడానికి ఒక కుటుంబం కావాలి. రూము, ఆహారం ఉచితం. ఫోన్ : 7032824506.

■ ఇంటి పనిమనిషి, వంట, ఇంటి పని చక్కని జీతం. Whats App మాత్రమే : 7673938999 హైదరాబాద్ కోసం.

■ ప్రైవేట్ మినీ బ్యాంకులలో పని చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. స్థలం: చిత్తూరు, గ్రీమ్స్‌పేట, పలమనేరు. సంప్ర: 9704013331.

ఎంబీయూ, శ్రీవిద్యానికేతన్‌లో

ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు



విద్యార్థుల నృత్యప్రదర్శన

చంద్రగిరి: మండలంలోని శ్రీసాయినాథ నగర్‌లో ఎంబీ యూనివర్సిటీ, శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడా వైస్ చైర్మన్ హరికృష్ణ హాజరయ్యారు. ఎంబీయూ చాన్స్‌లర్ డాక్టర్ మంచు మోహన్‌బాబు, ప్రో చాన్స్‌లర్ మంచు విష్ణు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్‌సీసీ జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ, కళాశాల, పాఠశాల విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తుడా వీసీ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలన్నారు. ఎంబీయూ ఈడీ వినయ్ మహేశ్వరి మాట్లాడుతూ తన జీవితం కూడా క్రీడలతోనే ప్రారంభమైందని గుర్తుచేసుకున్నారు. అనంతరం వారు తుడా వీసీని సత్కరించారు.



తుడా వీసీని సత్కరిస్తున్న ఎంబీయూ చాన్స్‌లర్ మోహన్‌బాబు, ప్రో చాన్స్‌లర్ మంచు విష్ణు

నిబంధనలు పాటించని ఆస్పత్రులు సీజ్

కోట: మండల కేంద్రంలో నిబంధనలు పాటించని మూడు ఆస్పత్రులను డీఎంహెచ్‌ఓ సీజ్ చేశారు. ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో తిరుపతి డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీహరి శనివారం కోటలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో హాస్పిటల్స్ నిర్వహణలో పలు అవకతవకలు బయటపడ్డాయి. ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించని మూడు హాస్పిటల్స్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రైవేట్, ఆర్‌ఎంపీ క్లినిక్‌లు అనుమతుల్లేకుండా ఖరీదైన వైద్యం చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఇదే విషయమై ఇటీవల కొందరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ జరిపి మూడు ఆస్పత్రులను సీజ్ చేసినట్లు తెలిపారు.

మృతిపై విచారణ

కోట ఆర్‌కే హాస్పిటల్‌లో డీఎంహెచ్‌ఓ విచారణ జరిపారు. కోట తూర్పువీధికి చెందిన శేఖర్‌బాబు కుమారుడు జయంత్(17) ఇటీవల ఆర్‌కే హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యమే తమ బిడ్డ మృతికి కారణమని వైద్యారోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు డీఎంహెచ్‌ఓ విచారణ జరిపారు. విచారణ తరువాతే చర్యలు తీసుకుంటామన్నారు. డీఎంహెచ్‌ఓ వెంట డాక్టర్ పాల్‌జాన్సన్ ఉన్నారు.



నిబంధనలు పాటించని హాస్పిటల్‌ను సీజ్ చేస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీహరి

పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

తిరుచానూరు: ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీలోని పరీక్ష కేంద్రాలను ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ కె.రాజారెడ్డి పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని కోరారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈనెల 13వ తేదీ నాటికి పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు పూర్తవుతాయని తెలిపారు. వెంటనే ఫలితాలను విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హుస్సేన్, పరీక్షల అధికారి (సీఈ) దామ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్వీయూలోని పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తున్న వీసీ రాజారెడ్డి

ప్రయాణికుల ఫిర్యాదులపై స్పందించాలి

తిరుపతి అర్బన్: ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోవాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) బ్రహ్మానందరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. తిరుపతి డీపీటీఓ కార్యాలయంలో శనివారం కడపజోన్ ఈడీ గోపీనాథ్‌రెడ్డితోపాటు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల డీపీటీఓలు, డీఎంలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ ఏయే ప్రాంతాల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందుతున్నాయో ఆరాతీశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాతోపాటు అన్నమయ్య జిల్లాలోనూ పుణ్యక్షేత్రాలను సమన్వయం చేసుకుంటూ సర్వీసులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఆర్టీసీ సర్వీసులు యథావిధిగా కొనసాగించాలని చెప్పారు. చిత్తూరు డీపీడీదో జితేంద్రనాథ్‌రెడ్డి, అన్నమయ్య డీపీటీవీ దేవేంద్ర, తిరుపతి డిప్యూటీ సీటీఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈడీ బ్రహ్మానందరెడ్డి

హరికథా చక్రవర్తి హఠాన్మరణం

- దేశ వ్యాప్తంగా సత్కారాలు అందుకున్న చంద్రశేఖర్ భాగవతార్
- పలువురు ప్రముఖులు, కళాకారుల సంతాపం

తిరుపతి కల్చరల్: దేశవ్యాప్తంగా ఎన్నో సత్కారాలందుకున్న ప్రముఖ హరికథ విద్వాంసులు గంగురాజు చంద్రశేఖర భాగవతార్ శనివారం గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఈయన స్వస్థలం శ్రీకాళహస్తి మండలంలోని మద్దిలేడు. ఈయన అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథ బోధనతో పాటు వేలాది సంఖ్యలో హరికథా కచ్చేరీలు చేశారు. తిరుమల, తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా అనేక పుణ్యక్షేత్రాల్లో వేలాది సంఖ్యలో హరికథా కచ్చేరిలు చేసి ప్రఖ్యాతులు పొందారు. ఈయన కవి, రచయిత కూడా. తన ప్రతిభా ప్రదర్శనతో హరికథా చక్రవర్తి, హరికథ విద్వన్మణి, హరికథక బాలభాస్కర వంటి బిరుదులు అందుకున్నారు. శ్రీవీవీఎం హరికథా గాన కళాపీఠం వారిచే సువర్ణహస్త ఘంటా కంకణ, మలేషియాలోని తెలుగు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సత్కారం, గౌరవ పురస్కారాలు అందుకున్నారు. శ్రీనివాస కల్యాణం, శ్రీ యోగినారేయణ జీవిత చరిత్ర (హరికథ), శ్రీ సద్గురు యోగి నారేయణ చరిత్ర (పద్య, గద్య), శ్రీ అమర నారేయణ శతకం (తాత్పర్య సహిత సంక్షిప్త వ్యాఖ్యానం) తదితర పుస్తకాలు రచించారు. చంద్రశేఖర భాగవతార్ మృతికి కైవారం శ్రీ యోగినారేయణమఠం ధర్మాధికారి ఎంఆర్ జయరామ్, అన్నమాచార్య ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ మేడసాని మోహన్ తదితరులు సంతాపం తెలిపారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి శోకతప్త హృదయాలతో నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం గోవింద ధామం వద్ద చంద్రశేఖర భాగవతార్ భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.



గంగురాజు చంద్రశేఖర భాగవతార్ (ఫైల్)

గంగ కాలువలో వ్యక్తి శవం



సత్యవేడు: పట్టణ సమీపంలోని కాలువలో శవాన్ని గుర్తించిన పోలీసులు వెలికి తీశారు. శనివారం మధ్యాహ్నం తెలుగు గంగ కాలువలో శవం తేలుతున్నట్లు సత్యవేడు వీఆర్‌ఓ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ వీరాంజనేయులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కలసి గంగ కాలువలో తేలుతున్న శవాన్ని గట్టుపైకి చేర్చారు. మృతుడి వయస్సు 45– 50 ఏళ్లు ఉంటుందని, 5.2 అడుగుల ఎత్తు, చామనచాయ, వంటిపై మెరూన్ రంగు కలిగిన పూమర్ డ్రాయర్ మాత్రమే ఉందని చెప్పారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 94407 96766ను సంప్రదించాలని కోరారు.

ఇంట్లోనే ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కేవీబీపురం: వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో శనివారం వెలుగుచూసింది. ఎస్‌ఐ సునీల్ కథనం మేరకు, అంజూరు పాళెం గ్రామానికి చెందిన అయ్యప్ప (45) వ్యవసాయ కూలీ. ఈయనకు భార్య అంజమ్మతోపాటు 6, 8 తరగతులు చదివే ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ క్రమంలో అంజమ్మ గతవారం భవానీ యాత్రకు వెళ్లింది. అయ్యప్ప వ్యవసాయ పనులు ముగించుకుని శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని మృతి చెందాడు. అంజమ్మ భవానీ యాత్ర ముగించుకుని శనివారం మధ్యాహ్నం ఇంటికి చేరుకుంది. ఇంటి తలుపులు తీసి చూడగా భర్త వేలాడుతుండడం చూసి షాక్‌కు గురైంది. కాసేపటి తరువాత తేరుకుని స్థానికుల సాయంతో మృతదేహాన్ని కిందకు దించి పోలీసులకు సమాచారం అందించింది. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

9న హాకీ క్రీడా ఎంపిక పోటీలు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 9వ తేదీ ఉదయం 7.30 గంటలకు జూనియర్ బాలబాలికలు, సీనియర్ మహిళల తిరుపతి జిల్లా హాకీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.ఆదిత్య తెలిపారు. ఎంపికైన బాలబాలికల జట్లు నంద్యాలలో జరిగే 12వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు, అలాగే సీనియర్ మహిళా జట్టు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జరిగే 12వ రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

వేడుకగా ఆండాళ్ నీరాటోత్సవాలు

తిరుపతి కల్చరల్: గోవిందరాజస్వామి వారి ఆలయంలో శ్రీఆండాళ్ అమ్మవారి నీరాటోత్సవాలు శనివారం వేడుకగా ప్రారంభమయ్యాయి. ఈనెల 13వ తేదీ వరకు వారం రోజుల పాటు అమ్మవారి నీరాటోత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు ఉదయం 5.30 గంటలకు శ్రీఆండాళ్ అమ్మవారు ఊరేగింపుగా బయలుదేరి శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయ మాడ వీధులు, చిన్నబజారు వీధి, కోదండరామాలయం మాడ వీధుల గుండా రామచంద్ర కట్టపై ఉన్న నీరాడ మండపానికి చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి అభిషేకం, ఆస్థానం చేపట్టారు. ఆండాళ్ అమ్మవారు స్వామి వారి కోసం చేసిన తపస్సుకు ప్రతీకగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం వరకు అమ్మవారు అక్కడే ఉండి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం అమ్మవారు శ్రీకోదండరామాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఊరేగింపుగా తిరిగి శ్రీగోవిందరాజస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఈ ఉత్సవం ఏడు రోజుల పాటు సాగనుంది. ఆలయ డెప్యూటీ ఈఓ వీఆర్.శాంతి, ఏఈఓ రవికుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద మూర్తిరాజు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ అవినీతిపై విచారణ



విచారిస్తున్న చిత్తూరు జిల్లా డీఐజీ గిరిబాబు

నాయుడుపేట: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో డీఐజీ గిరిబాబు శనివారం విచారణ చేపట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గతంలో నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని దువ్వూరు మధుసూదన్‌రెడ్డికి గ్రామనత్తం భూమి 3 అంకణాలు రిజిస్ట్రేషన్ చేయకపోవడంపై ఫిర్యాదు చేశారని, లంచం ఇస్తేనే రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశానన్నారు. విచారణ అనంతరం నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తానని చెప్పారు. బాధితుడు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్‌లు పరిశీలించాలని డీఐజీ దృష్టికి తీసుకెళ్లారు. విచారణలో సబ్ రిజిస్ట్రార్ శోభమ్మ, సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో రాపూరు సీసీ మృతి



సునీత (ఫైల్)


సైదాపురం: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెలుగు సీసీ సునీత శనివారం తుది శ్వాసవిడిచారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు సైదాపురానికి చెందిన సునీత రాపూరు వెలుగు కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి కార్యాలయం నుంచి తండ్రి రాజా బైక్‌పై వస్తుండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో ఇద్దరూ గాయపడ్డారు. వీరిని నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సునీత శనివారం మృతి చెందారు.

దివ్యాంగులకు ప్రత్యేక శిబిరం

తిరుపతి అర్బన్: దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు(జైపూర్ ఫుట్ క్యాంపు) పంపిణీ చేసేందుకు కొలతలు తీసుకునేందుకు రోజా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతిలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ సహాయ సంచాలకులు శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 22 వరకు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శ్రీవారి సన్నిధి, కాశీ అన్నపూర్ణ ఆర్య వైశ్య సత్రం, బైపాస్ రోడ్డు, ఎస్‌బీఐ ఎదురుగా శ్రీనివాస నగర్‌లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు, 2 ఫొటోలు తీసుకురావాలని వెల్లడించారు.



కళాశాల ప్రాంగణంలోని భగవాన్ విశ్వకర్మ విగ్రహం



సిమెంట్‌తో చేసిన అనంత పద్మనాభస్వామి

సకల ప్రాణకోటిని సృష్టించిన చతుర్ముఖుని మహిమాన్విత ఆకృతి ఎలా ఉంటుంది..? శేషపాన్పుపై శయనించిన విష్ణుమూర్తి దివ్యమంగళరూపం ఎలా ఉంటుంది..? లయకారుడైన పరమేశ్వర తేజోస్వరూప ప్రకాశం ఎలా ఉంటుంది..? జగజ్జననిదేదీప్య ప్రతిరూపం ఎలా ఉంటుంది..? పురాణేతిహాసాల్లో పేర్కొన్న దేవతామూర్తులను కట్టెదుట ఆవిష్కరించింది భారతీయ శిల్పకళాకారులే. మనోనేత్రంలో ముద్రించుకున్న దైవరూపాలకు ఉలితో జీవం పోసింది వీరే. అలాంటి అద్భుత కళాకారులకు పుట్టిల్లుగా వర్థిల్లుతోంది తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర శిల్ప కళాశాల.. ఇక్కడ కఠిన శిలలు సైతం అబ్బురపరిచే కళాకృతులుగా రూపుదిద్దుకుంటున్నాయి..దేవతామూర్తులుగా రూపాంతరం చెంది వందలాది ఆలయాల్లో కొలువుదీరివిశేష పూజలందుకుంటున్నాయి.. హిందూసాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి ఎలుగెత్తి చాటుతున్నాయి. భారతీయశిల్పుల ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకువెళుతున్నాయి..ఈ క్రమంలోనే కళాశాలలో శిక్షణ పొందిన ఔత్సాహిక శిల్పులు ఆగమశాస్త్రబద్ధంగా ఆలయాలను నిర్మిస్తున్నారు.. మనిషిని సృష్టించిన బ్రహ్మదేవుడే అచ్చెరువొందేలా దైవ ప్రతిమలను ప్రతిసృష్టి చేస్తున్నారు.. భగవత్ స్వరూపాలను కనులముందు సాక్షాత్కరింపజేస్తున్నారు..గర్భగుడి మొదలు ప్రాకారాల వరకు మహోన్నతంగా కట్టడాలను తీర్చిదిద్దుతున్నారు.. టీటీడీ అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని విశిష్ట కళారూపాలను ఆవిష్కరిస్తున్నారు.



శిల్పంగా మెరిసి.. దైవంగా కొలిచి..

యెండ్లూరి మోహన్, తిరుపతి డెస్క్

భారతీయ ఇతిహాసాల్లో శిల్పశాస్త్రానికి ఓ ప్రత్యేకత ఉంది. సంస్కృతి సంప్రదాయాల ప్రతిష్టను ఇనుమడింపజేసే శిల్ప గ్రంథాలకు హిందూ ధర్మంలో సమున్నత స్థానం ఉంది.పురాణాలను అనుసరించే నాటి రాజులు పలు దేవాలయాలను నిర్మించారు. ఆధ్యాత్మిక వైభవానికి శ్రీకారం చుట్టారు. అందులో శిల్పుల పాత్ర విశిష్టమైంది. ఆగమ, ధర్మశాస్త్రాలకు కట్టుబడి మహిమాన్వితమైన వేలాది ఆలయాలకు అప్పట్లోనే ప్రాణ ప్రతిష్ఠ చేశారు. వారికి అద్భుత ప్రతిభాపాటవాలకు నిదర్శనంగా ఈ నాటికి చెక్కుచెదరని కట్టడాలను ఆవిష్కరించారు. తదనంతర కాలంలో ప్రాభవం కోల్పోయిన శిల్ప కళకు పునరుజ్జీవం పోసేందుకు టీటీడీ నడుంబిగించింది. అందులో భాగంగా శ్రీవేంకటేశ్వర శిల్ప కళాశాలను ప్రారంభించింది. హిందూ సాంస్కృతిక విశిష్టతను చాటేలా కళాకారులను తీర్చిదిద్దుతోంది. ఇక్కడ శిల్ప శాస్త్రంలో పేర్కొన తాళమానం ప్రకారంగా దేవతా మూర్తుల ప్రతిమలను చెక్కుతారు. ఒక్క అడుగు నుంచి 7అడుగుల వరకు విగ్రహాలను సిద్ధం చేస్తారు.

ఉచితంగా విగ్రహాలు

ఎస్వీ శిల్ప కళాశాలలో తయారుచేసిన విగ్రహాల్లో వేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారి ప్రతిమలను పూర్తి ఉచితంగా ఆలయాలకు అందిస్తారు. అలాగే దళిత వాడల్లో నిర్మించే ఆలయాలకు కూడా విగ్రహాలు ఉచితంగా అందజేస్తున్నారు. ఇతర దేవతామూర్తులను కొనుగోలు చేసే భక్తులకు 75శాతం రాయితీ ఇస్తున్నారు. అయితే విగ్రహం కావలసిన వారు ఆలయ నిర్మాణస్థలాన్ని సర్టిఫై చేసుకోవాలి. అసిస్టెంట్ దేవదాయశాఖ కమిషనర్ నుంచి గర్భాలయ ప్లాన్ ఆమోదింపజేసుకుని గ్రామ కమిటీతో కలిసి టీటీడీ ఈఓకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి విగ్రహాలను మంజూరు చేస్తారు.

ఉన్నతస్థానాల్లో స్థిరపడిన కళాశాల విద్యార్థుల సంఖ్య

దేవదాయశాఖ 100	టీటీడీ ఇంజనీరింగ్ విభాగం 30
ఎస్వీఐటీఎస్ఏ, టీటీడీ 50	ఎస్వీ ప్రొడక్షన్ సెంటర్ 100
ఆర్కియాలజీ విభాగం 20	ఏపీ టూరిజం 10
ప్రభుత్వ డ్రాయింగ్ విభాగం 50	సెల్ఫ్ వర్క్‌షాప్ 85
స్థపతి క్లాస్-1 కాంట్రాక్టర్లు 25	విదేశాల్లో స్వయం ఉపాధి 12
ప్రైవేట్ కాంట్రాక్టర్లు 95	సినిమా ఆర్ట్ డైరెక్టర్లు 10

కృష్ణశిలలే శ్రేష్ఠం

తమిళనాడు రాష్ట్రం కాంచీపురం సమీపంలోని సురధనూరు, అరంగొండ్రం, పట్టిమలైకుప్పం క్వారీల్లో లభించే కృష్ణశిల(పురుష శిల)లు విగ్రహాల తయారీకి శ్రేష్టం. శిల్పాన్ని తీర్చిదిద్దేందుకు ఈ రాళ్ల అనుకూలంగా ఉంటాయి. కృష్ణశిలతో తయారు చేసిన విగ్రహంపై కొడితే ఘంటానాదం, ఓంకార నాదం వినిపిస్తుంది.

విదేశాలకు సైతం

అమెరికాలోని పిట్స్ బర్గ్‌లో కొలువైన వేంకటేశ్వరుడు.. మిచిగాన్‌లో పూజలందుకుంటున్న శ్రీదేవి, భూదేవి సమేత వేంకటనాథుడు.. మలేసియాలోని భక్తులను కటాక్షిస్తున్న అలమేలుమంగపతి.. ఇండోనేషియాలో అనుగ్రహిస్తున్న శ్రీనివాసుడి విగ్రహాలు శ్రీవెంకటేశ్వర శిల్పకళాశాలలో ప్రాణం పోసుకున్నవే. ఇక్కడ తయారు చేసిన ప్రతిమలు అత్యంత నాణ్యంగా ఉంటాయని ప్రతీతి. 2008లో శిల్పకళాశాలను టీటీడీ ఇంజినీరింగ్ విభాగంలో విలీనం చేశారు. దీంతో విగ్రహాల తయారీ మరింత వేగం పుంజుకుంది. ప్రతి సంవత్సరం సుమారు 10వేల విగ్రహాలు సిద్ధమవుతున్నాయి.

తెలంగాణ సచివాలయానికి సైతం

హైదరాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ సచివాలయానికి సైతం తిరుపతి ఎస్వీ శిల్పకళాశాలలోనే ప్రతిమలు తయారవుతున్నాయి. అక్కడి నల్లపోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసేందుకు 2.06 అడుగుల గణపతి, 2.00అడుగుల సుబ్రమణ్యస్వామి విగ్రహం, 2.10అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహాలు, 1.06అడుగుల సింహవాహనం, 1.06అడుగుల నందివాహనం, 4.06అడుగుతో శివలింగంతోపాటు పనవట్టం సిద్ధం చేస్తున్నారు.

ఎగ్జిబిషన్‌లో విక్రయాలు

శిల్ప కళాశాలలో తీర్చిదిద్దిన ప్రతిమలను శ్రీవారి బ్రహ్మోత్సవాలు, పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. 2022, ఫిబ్రవరి 26 నుంచి మార్చి3 వరకు ఏర్పాటు చేసిన శిల్ప ప్రదర్శనను సుమారు 10,157 మంది భక్తులు సందర్శించారు. మొత్తం 585 ప్రతిమలు కొనుగోలు చేశారు, తద్వారా కళాశాలకు రూ.2,17,444 ఆదాయం వచ్చింది.



శిల్పాలు చెక్కుతున్న శిల్పులు

శ్రీవేంకటేశ్వర శిల్పకళాశాల ప్రస్థానం

ఆలయాల నిర్మాణం, కొలతలు సమగ్రంగా ఉండాలనే ఉద్దేశంతో శిల్పశాస్త్ర ప్రాముఖ్యతను గుర్తించిన టీటీడీ 1960లో తొలుత శిల్పకళ శిక్షణ కేంద్రాన్ని స్థాపించింది. అప్పట్లో సర్టిఫికెట్ కోర్సు మాత్రమే ఉండేది. 1978లో ప్రొడక్షన్ సెంటర్ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో కళాశాలగా అప్‌గ్రేడ్ చేసింది. 1986లో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ట్రైనింగ్ గుర్తింపు రావడంతో డిప్లొమా కోర్సులు ప్రారంభించింది. ప్రస్తుతం ఈ కళాశాలకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తింపు సైతం లభించడం విశేషం. ఈ మేరకు దక్షిణ భారతదేశంలో తమిళనాడులోని మహాబలిపురం తర్వాత ఈ కళాశాలలో మాత్రమే డిప్లొమా కోర్సులు ఉండడం గమనార్హం. ప్రస్తుతం శ్రీవేంకటేశ్వర శిల్ప కళాశాలలో 120 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ప్రిన్సిపల్ పర్యవేక్షణలో 12మంది స్థపతులు బోధిస్తున్నారు. 2021 వరకు ఈ కళాశాలలో 742 మంది విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకున్నారు.



శ్రీ వేంకటేశ్వర శిల్ప కళాశాల

విద్యార్థి ఖాతాలో రూ.లక్ష..

ఏటా ప్రతి విభాగంలో 10 మంది చొప్పున 60 మంది విద్యార్థులకు ప్రవేశం ఉంటుంది. 21 ఏళ్లలోపు పది పాసైన వారికి మాత్రమే అవకాశం కల్పిస్తారు. కోర్సులో చేరిన ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతాలో టీటీడీ ముందుగానే రూ.లక్ష చొప్పున జమచేస్తుంది. 4 ఏళ్ల తర్వాత కోర్సు చేసిన విద్యార్థికి వడ్డీతో సహా అందజేస్తారు.

4ఏళ్ల పాటు సకల వసతులతో ఉచితంగా..

శిల్ప కళాశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా 4ఏళ్ల కోర్సు కాలంలో వసతి, భోజనం కల్పిస్తారు. అలాగే శిల్పశాస్త్ర గ్రంథాలు అందిస్తారు. ఫైనలియర్ విద్యార్థులను దక్షిణ భారతదేశంలోని ప్రముఖ చారిత్రక ఆలయాల సందర్శనకు తీసుకెళతారు.

బోధనాంశాలు ఇవే..

డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు రూప ధ్యానం, సంస్కృతం , ఇంగ్లీషు, ఆగమములు, ప్రతిమా లక్షణం, ప్రతిమా చిత్రం, ప్రసాద లక్షణం, ప్రసాద చిత్రం, భారతీయ కళల చరిత్ర, నిర్మాణ వస్తువులు, సివిల్ డ్రాయింగ్‌తో ప్రాక్టికల్స్ తదితర బోధనాంశాలు ఉంటాయి.

శిల్ప కళాశాల ఎక్కడ ఉందంటే..

తిరుపతిలోని అలిపిరికి అతి సమీపంలో సుమారు ఐదెకరాల్లో కళాశాల నిర్మించారు. 0877-2264637, ఎస్‌వీఐటీఎస్ఏటీటీటీ. యాహూ.కామ్ ద్వారా సంప్రదించవచ్చు.

కలంకారీలో సర్టిఫికెట్ కోర్సు

వేంకటేశ్వర శిల్ప కళాశాలలో కలంకారీ విభాగంలో సైతం సర్టిఫికెట్ కోర్సు కింద ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఏటా ఈ కోర్సులో 10మందికి ప్రవేశం కల్పిస్తారు. 2 ఏళ్ల పాటు కలంకారీ విభాగంలో తర్ఫీదు ఇస్తారు. 10వ తరగతి ఉత్తీర్ణులైనవారు ఈ కోర్సులో చేరేం దుకు అర్హులు. ఇంగ్లీషు, భారతీయ సంప్రదాయ కళల చరిత్ర, కలంకారీ కళ థియరీ, లైన్ డ్రాయింగ్, ప్రాక్టికల్స్ (ప్రాసెస్), మార్కెటింగ్ థియరీ తదితర బోధనాంశాలు ఉంటాయి.

డిప్లొమా కోర్సుల వివరాలు

- ఆలయ నిర్మాణం శిలా శిల్పం
- సుధా శిల్పం లోహ శిల్పం
- దారుశిల్పం
- సంప్రదాయ వర్ణ చిత్రలేఖనం



ఆలయ నమూనా సిద్ధం చేస్తున్న విద్యార్థులు

గర్వంగా ఉంది



ఎస్వీ శిల్ప కళాశాలలో చదువుకున్న విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకుని ఉన్నతస్థానాల్లో స్థిరపడుతుంటే గర్వంగా ఉంది. నేర్పించిన మెళకువలతో అద్భుతమైన శిల్పాలు చెక్కుతున్నారు. దేవాలయాలు నిర్మించటంలో గొప్ప ప్రతిభను కనబరుస్తున్నారు. ఇక్కడ పూర్తి స్థాయిలో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నాం. కోర్సు పూర్తి చేసుకోవడానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నాం.

– వెంకటరెడ్డి, ప్రిన్సిపల్, ఎస్వీ శిల్ప కళాశాల

మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాం



డిప్లొమా కోర్సుల తర్వాత ఇక్కడే పరిశోధనలు చేపట్టేలా యూనివర్సిటీ స్థాయికి అప్‌గ్రేడ్ చేయించేందుకు చర్యలు చేపడుతున్నాం. శిల్ప కళాశాలతో పాటు మ్యూజిక్ కాలేజీని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాం. ఈ మేరకు ఇండియన్ నాలెడ్జ్ షేరింగ్ సెంటర్ (ఐకేఎస్)కు ప్రతిపాదనలు పంపించాం. రెండు కళాశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. హిందూ ధర్మప్రచార వ్యాప్తిలో భాగంగానే చరిత్ర, పురాణాలు కాపాడాలనే ఉద్దేశంతో నూతన విధానాలను ప్రవేశపెడుతున్నాం. విద్యార్థులు శిల్ప కళలపై దృష్టి పెడితే గొప్ప అవకాశాలు వస్తాయి.

– సదా భార్గవి, జేఈఓ, టీటీడీ

టీటీడీ సంస్థల్లోనే విద్యాభ్యాసం



టీటీడీ సంస్థల్లోనే మొత్తం విద్యాభ్యాసం సాగింది. తొలుత బాలమందిర్‌లో 1నుంచి 5వ తరగతి, తర్వాత ఎస్‌జీఎస్ హైస్కూల్‌లో 10వ తరగతి పూర్తి చేశను. 2006–2010లో శిలా శిల్ప విభాగంలో డిప్లొమా పూర్తి చేసుకున్నా. కోర్సు పూర్తవ్వగానే ప్రొడక్షన్ సెంటర్‌లో ఉద్యోగం వచ్చింది. 12ఏళ్లగా పనిచేస్తున్నా. ప్రతిమకు తగ్గట్టు వేతనం ఇస్తున్నారు. శ్రీవారి కృపతో హాయిగా జీవనం సాగిస్తున్నా.

– నాగరాజు, శిల్పి

ఉన్నత స్థితికి చేరాం



శిల్ప కళాశాలలో శిక్షణ పొందిన మేమందరం ఉన్నత స్థితికి చేరాం. నేను 2012–16లో డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్నా. శిలా శిల్పాలు చెక్కుతూ ప్రొడక్షన్ సెంటర్‌లో పని చేస్తున్నా. ఇక్కడ తయారవుతున్న శిల్పాలు దేశవిదేశాలకు చేరి పూజలందుకుంటున్నాయి. అందుకు మాకు చాలా గర్వంగా ఉంది. ఏడు కొండలవాడి కటాక్షంతోనే ఇది సాధ్యమైంది.

– శివకుమార్, శిలా శిల్పి

అద్భుతమైన అవకాశాలు



ఎస్వీ శిల్ప కళాశాలలో 1995 సంవత్సరం కోర్సు పూర్తి చేసుకున్నా. 1997లో ఫిలిం సిటీలో ఉద్యోగం వచ్చింది. 2011లో శ్రీరామరాజ్యం సినిమాకు పనిచేశా. అలాగే ఓం నమో వేంకటేశాయ, బింబిసారా, పటాస్, తొలిప్రేమ తదితర చిత్రాలకు ఆర్కిటెక్చర్ నేనే చేశా. ఎస్వీ కళాశాలలో చదువుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. అక్కడ పొందిన శిక్షణే మాకు ఇక్కడ అద్భుతమైన అవకాశాలను అందిస్తోంది.

– మన్నె కిరణ్‌కుమార్, పూర్వ విద్యార్థి, ఆర్కిటెక్ట్

శాస్త్ర, సంప్రదాయాల ప్రకారమే..



శాస్త్రాలలో పేర్కొన్న విధంగా తప్పులు లేకుండా శిల్పాలను తయారు చేయడం ఇక్కడి ప్రత్యేకత. తమిళనాడు నుంచి తెప్పిస్తున్న కృష్ణశిలలను ఉపయోగించి నాణ్యమైన శిల్పాలను చెక్కి దేవాలయాలకు అందజేస్తున్నాం. ఇక్కడ తయారైన ప్రతిమలు దేశవిదేశాలకు చేరుకుని పూజలందుకుంటున్నాయి. ప్రస్తుతం ఏటా 10 వేలకు పైగా విగ్రహాలను ఎస్వీ శిల్ప కళాశాలలో తయారు చేస్తున్నాం.

– మహేంద్రారెడ్డి, ఏఈ, ఎస్వీ శిల్ప కళాశాల



శిల్ప కళాశాలలో విగ్రహాల ప్రదర్శన



శ్రీనివాసుని శిలా శిల్పం



సరస్వతి దేవి లోహశిల్పం



ఆలయ నిర్మాణ నమూనా



సిమెంటు శిల్పాలు



లోహ శిల్పాలు



దారు శిల్పం



సంప్రదాయ వర్ణ చిత్రం



కలంకారీ చిత్రం

ఫోటోలు : కేతారి మోహనకృష్ణ

ఉప్పొంగిన యువజనోత్సాహం



అధ్యాపకులతో పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థులు



ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీతో మహాత్మాగాంధీ వర్సిటీ విద్యార్థులు

తిరుచానూరు : శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీలో ఐదు రోజులుగా పద్మతరంగ్ పేరుతో నిర్వహించిన 36వ ఇంటర్ యువజనోత్సవ పోటీలు శనివారంతో ముగిశాయి. దేశ వ్యాప్తంగా పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో వివిధ విభాగాల్లో విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా వీసీ దువ్వూరి జమున మాట్లాడుతూ యువజనోత్సవాలు అద్భుతంగా నిర్వహించామన్నారు. ప్రొఫెసర్ అలేఖ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఎస్.రజని, చీఫ్ కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్స్ అనూరాధ, త్రిపుర సుందరి, కన్వీనర్ ఆర్ఎస్ఎస్ శైలేశ్వరి, మీడియా కో–ఆర్డినేటర్ నీలిమ, పీఆర్ఓ రజని పాల్గొన్నారు.

విజేతలు వీరే..

యువజనోత్సవ పోటీలలో భాగంగా మ్యూజికల్ ఈవెంట్స్‌కు సంబంధించి కేరళలోని మహాత్మా గాంధీ వర్సిటీ విద్యార్థులు విన్నర్‌గా నిలిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ అందుకున్నారు.అలాగే యూనివర్సిటీ ఆఫ్ కేరళ విద్యార్థులు రన్నరప్‌గా నిలిచారు. నృత్యంలో శ్రీశంకరాచార్య వర్సిటీ బృందం విన్నర్‌గా, శ్రీపద్మావతి మహిళా వర్సిటీ రన్నరప్‌గా నిలిచింది. వ్యాసరచనలో యూనివర్సిటీ ఆఫ్ కేరళ విన్నర్‌గా, కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ రన్నరప్‌గా నిలిచింది. థియేటర్ ఈవెంట్స్‌లో యూనివర్సిటీ ఆఫ్ కేరళ విన్నర్‌గా, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కేరళ రన్నరప్‌గా నిలిచింది. ఫైన్ ఆర్ట్స్‌ల్లో యోగివేమన వర్సిటీ విన్నర్‌గా, మహాత్మాగాంధీ వర్సిటీ రన్నర్‌గా నిలిచింది.

‘అపూర్వ’లో సంక్రాంతి బంపర్ ఆఫర్లు

తిరుపతి కల్చరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తిరుపతిలోని ఏఐఆర్ బైపాస్ రోడ్డు, తీర్థకట్ట వీధిలోని అపూర్వ వస్త్ర షోరూంలలో అద్భుతమైన బంపర్ ఆఫర్లు అందజేస్తున్నట్లు షోరూం అధినేతలు అరుణ్‌మాలా, రాజేష్ తెలిపారు. అధునాతన డిజైన్లు, నాణ్యమైన శారీలు, వస్త్రాలు హోల్‌సేల్ ధరలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఒకటి కొంటే మరొకటి ఉచితం, 50 శాతం డిస్కౌంట్ ధరలకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి రూ.2వేల కొనుగోలుపై స్పాట్ గిఫ్ట్ ఇస్తామన్నారు. అలాగే పట్టు, ఫ్యాన్సీ శారీలు తక్కువ ధరలకు అందించడం అపూర్వ ప్రత్యేకత అని తెలిపారు.



అపూర్వ వస్త్ర షోరూంలో కస్టమర్ల సందడి

అలిగితివా.. సఖీ ప్రియా!





శ్రీవారి అధ్యయనోత్సవాల్లో భాగంగా శనివారం తిరుమలలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారి ప్రణయ కలహోత్సవం నిర్వహించారు. అలిగిన వెళ్లిపోతున్న అమ్మవార్లను ఏడుకొండలస్వామి వేడుకునే ఘట్టాన్ని కమనీయంగా ఆవిష్కరించారు. – తిరుమల

క్లుప్తంగా

ముందస్తు ఎన్నికల మాటలేదు



ప్రసంగిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సంతృప్తికరంగా, ప్రజారంజకంగా సాగుతోందని లోక్‌సభ ప్యానల్ స్పీకర్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి చెప్పారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తే లేదని, ఐదేళ్ల షెడ్యూల్ పూర్తిచేసి, 2024 ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. శనివారం ఆయన పుంగనూరు మున్సిపాలిటీలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలను చూసి ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్నది ఊహాగానాలు మాత్రమేనన్నారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన పూర్తిచేసి ఎన్నికలకు వెళ్తామన్నారు. ఎన్నికల్లో తాము అందించిన సంక్షేమ పథకాలను ధైర్యంగా ప్రజలకు వెల్లడించేందుకే ముందుగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 175 నియోజకవర్గాల్లోనూ అన్ని రకాల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 175 నియోజకవర్గాల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 98 శాతం హామీలను నేరవేర్చి , రికార్డు సృష్టించారని కొనియాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరూ చిరకాలం ముఖ్యమంత్రిగా ఉండేలా ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ భరత్, ఏపీఐఐసీ చైర్మన్ షమీమ్‌అస్లాం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు జింకా వెంకటాచలపతి, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోండి

చిత్తూరు కలెక్టరేట్ : జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష 2023కు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో విజయేంద్రరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా నివాసం ఉంటున్న వారు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు 9491832148, 8297726559 నంబర్లలో సంప్రదించవచ్చని డీఈవో వెల్లడించారు.

ప్రణాళికలు సమగ్రంగా ఉండాలి

పుత్తూరు రూరల్: పాఠశాల, ఆవాస ప్రాంత అభివృద్ధి ప్రణాళికలు సమగ్రంగా ఉండాలని తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ 2023–24 సంవత్సరానికి సంబంధించి పాఠశాల అభివృద్ధి, ఆవాస ప్రాంత ప్రణాళికలను సంపూర్ణంగా నిర్దీత సమయంలో అందజేయాలని చెప్పారు. హెచ్‌ఎంలు ఇచ్చే సమాచారానికి అనుగుణంగా భవిష్యత్ నిధుల కేటాయింపులుంటాయన్నారు. బడి బయటి పిల్లల వివరాలను సేకరించి, వారిని బడిలోకి తీసుకురావల్సిన బాధ్యత సీఆర్పీలదేనన్నారు. సమగ్ర శిక్ష సీఎంఓ సురేష్, ఎంఈఓ తిరుమలరాజు, హెచ్‌ఎంలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఏఐ పీడీ కన్నుమూత



ప్రశాంత్ (ఫైల్)

చిత్తూరు కార్పొరేషన్: జిల్లా నేషనల్ హైవే అథారిటీ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) పీడీ రాగిమాను ప్రశాంత్ శనివారం కన్నుమూశారు. గురువారం రాత్రి బీపీ పెరగడంతో కుటుంబ సభ్యులు తిరుపతిలోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం 12 గంటలకు తిరుపతిలోని అక్కారంపల్లె రోడ్డులోని గోవింద ధామం శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన మృతి పట్ల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. చిత్తూరులోని కొండమిట్ట ప్రాంతవాసి ప్రశాంత్. పదోతరగతి వరకు ఇక్కడే చదివారు.

వృద్ధునిపై జంతువు దాడి

సదుం: వృద్ధునిపై ఓ జంతువు దాడి చేసి గాయపరచిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు, జాండ్రపేటకు చెందిన వెంకటరామయ్య అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులుతో కలిసి సమీపంలోని గార్గేయనది వద్దకు బహిర్భూమికి వెళ్లాడు. అక్కడ పొదలో అలికిడి కావడంతో రాయి విసిరాడు. అది వృద్ధునిపై దాడి చేసి గాయపరిచింది. అతన్ని స్థానిక సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. తమపై దాడి చేసింది పులేనని వారు చెప్పడంతో కలకలం రేగింది. అయితే అటవీ అధికారులు స్థలాన్ని పరిశీలించి, బాధితునితో మాట్లాడారు. అనంతరం మీడియాతో ఇన్‌చార్జి ఎఫ్‌ఎస్‌వో సుధాకర మాట్లాడుతూ, అక్కడ పులి సంచరించిన ఆనవాళ్లు ఏవీ లేవన్నారు.

ఔషధ వనం



బిల్లుడు చెట్టు

శేషాచలం అంటే ఔషధ వనం. ఇప్పటివరకూ మనకు శేషాచల కొండలు అంటే వేంకటేశ్వర స్వామి నిలయం, ఎర్రచందనం అడవులని మాత్రమే తెలుసు. కానీ ఇక్కడ అపర సంజీవని వంటి వన మూలికలు, ఔషధ మొక్కలు ఎన్నో ఉన్నాయి. ఆస్పత్రులే లేని కాలంలో రాజులు, జమీందార్లకు ఈ శేషాచలమే వైద్యశాల. ఔషధ మొక్కలు.. వనమూలికలతోనే ఎలాంటి జబ్బులైనా నయం చేసేవారు. నిజానికి ఆ నాటి నుంచి నేటికీ అడవిలో లభించే ఈ ఔషధ మొక్కల గురించి కొందరికి మాత్రమే తెలుసు. నేటి తరానికి ఒకింత విడ్డూరం అనిపించినా.. నాటి ఆయుర్వేద వైద్య మూలాలే నేటి అల్లోపతి, హోమియోపతి, ఆయుష్ తదితర అన్ని రకాల వైద్యానికి ఆధారం. ఇంతటి అద్భుతమైన ఔషధ మొక్కలు, వనమూలికలు, వృక్షాలను తనలో దాచుకున్న శేషాచలం కొండల్లో అన్వేషణ సాగిస్తే తెలిసిన విశేషాలు....

– తిరుపతి అలిపిరి

ఊడుగ చెట్టు(అంకోలము)

వేర్లు, పండ్లు, విత్తనాలను ఉపయోగించి ఆయుర్వేద మందులు తయారుచేస్తారు. అలంగియేసి కుటుంబానికి చెందినది ఈ మొక్క. ఆంగ్లంలో అలంగియం సాల్విఫోలియం అని పిలుస్తారు. ఆస్ట్రింజెంట్, ఆంథెల్మింటిక్, డయేరియా, లెప్రసీ, ఎరిసిపెలాస్, చర్మ వ్యాధులు, మూత్ర సంబంధిత రుగ్మతలు, జ్వరము, రక్తస్రావము, వెర్రి కుక్కలు, కండ్లకలక తదితర వ్యాధుల నివారణకు దీనిని ఉపయోగిస్తారు.





విశేషాచలం

శేషాచలం.. సంజీవని

- సప్తగిరులు.. వనమూలికల భాండాగారాలు
- అరుదైన ఔషధ మొక్కల ఆలవాలం ఈ కొండలు
- ఎంతటి ప్రాణాంతక వ్యాధులైనా ఇక్కడి మూలికలతో నయం
- శేషాచలం అడవులు బొటానికల్ స్వర్గంగా నానుడి
- 176కుటుంబాలకు చెందిన 1500జాతుల మొక్కలే ఇక్కడ ప్రసిద్ధి

శేషాచల అటవీ ప్రాంతం ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లా వ్యాప్తంగా 526చదరపు కిలో మీటర్లు (82,500 హెక్టార్ల)లో వ్యాపించి ఉంది. దీన్ని రెండు విభాగాలుగా విభజించారు. శ్రీ వేంకటేశ్వర నేషనల్ పార్కు–353చదరపు కిలోమీటర్లు టీటీడీ పర్యవేక్షణలో, వన్యప్రాణి అభయారణ్యం – 526చదరపు కిలోమీటర్లు అటవీశాఖ పర్యవేక్షణలో ఉన్నాయి. ఈశాన్య పర్వత శ్రేణుల్లో భాగమైన శేషాచలం కొండలు ఎన్నో వింతలు, విశేషాలు, చరిత్రలు, అద్భుతాలకు ఆలవాలం.

దేవతా మూర్తులకు నిలయంగా నానుడిలో ఉన్న శేషాచలం కొండలను బొటానికల్ స్వర్గం అని పరిశోధకులు పిలుస్తుంటారు. అత్యంత అరుదైన ఔషధ, వన మూలికలతో తయారు చేసిన ఆయుర్వేద మందులు మానవాళికి ఆయువుతోపాటు ఆరోగ్యాన్ని అందిస్తున్నాయి. ఈ కారడవిలో 176 కుటుంబాలకు చెందిన 1500కు పైగా జాతుల మొక్కలను పరిశోధకులు గుర్తించారు. ప్రతి మూలిక, మొక్క కూడా ఏదో ఒకరకమైన మానవ, జంతు, పక్షు వ్యాధులను నయం చేసే గుణాలను కలిగి ఉన్నాయని పరిశోధకులు తేల్చి చెప్పారు. ప్రపంచంలో ఎక్కడ వ్యతికినా దొరకని అతి అరుదైన జాతి వృక్షాల్లో ఎర్రచందనం ఇక్కడి ప్రత్యేకత. దీంతోపాటు జాలారీ, తంబ జాలారి, తెల్లకరక, మొగిలి వంటివి ఇక్కడ దర్శనమిస్తాయి. శేషాచల అడవుల్లో దొరికే ఈ అరుదైన వృక్ష, జంతు, పక్షి జాతులపై నిత్యం జాతీయ, అంతర్జాతీయ పరిశోధనలు జరుగుతుండటం విశేషంగా చెప్పవచ్చు.

అంతర్జాతీయ గుర్తింపు

అరుదైన పక్షి, జంతు, వృక్ష జాతులు ఇక్కడ మాత్రమే దర్శనమిస్తాయి. ఈ నేపథ్యంలోనే శేషాచల పర్వత శ్రేణిని బయోస్పియర్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఇక్కడ సంచరించేందుకు అడవులపై ఆధారపడి జీవనం సాగించే వారికి మాత్రమే అనుమతి ఉంటుంది. దీనినే బఫర్ జోన్ అంటారు. బయోస్పియర్ జాతీయ, అంతర్జాతీయ పరిశోధనలు జరుగుతూనే ఉంటాయి. శేషాచల అడవులకు అంతర్జాతీయ గుర్తింపు రావటం విశేషం.

గిల్లతీగ



గిల్లతీగ ప్రత్యేకించి శేషాచలంలోని తలకోన అటవీ ప్రాంతంలో మాత్రమే మనకు కనిపిస్తుంది. ఇది లయనాసి తీగల జాతికి చెందినది. చెట్టుకు చెట్టును ఆధారం చేసుకొని అడివంతా అల్లుకుంటూపోతుంది. ఇది మూడు వతాబ్దాల నాటిదని పరిశోధకులు చెబుతున్నారు. తలకోన ప్రాంతంలో సుమారు 5 కిలోమీటర్ల మేర అల్లుకుపోవడాన్ని చూడవచ్చు. దీని చుట్టుకొలత 260 సెంటీమీటర్లు ఉంటుంది. ఈ తీగకు కాసే కాయలు సుమారు 100సెంటీమీటర్లు పొడవు ఉంటుంది. వృక్ష కాయలలో అతిపెద్ద కాయగా పరిగణిస్తారు. కొండజాతి ప్రాంతీయులు దీని కాయల్లో ఉన్న గుజ్జును తొలిగించి అగ్గిపెట్టెగా వాడుకుంటారు. మరి కొందరు నసిం డబ్బాగాను వాడతారు. తీగ బెరడులో సఫోనిక్ అనే చేపల చంపే పదార్థం ఉంటుంది.

నేలవేము



ఈ రకం చెట్టు శేషాచలం అడవిలో ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఈ మొక్కననుయాంటిపైరేటిక్, యాంటిపెరియాడిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, అల్సర్లు, దీర్ఘకాలిక జ్వరాలు, బ్రాంకైటిస్, చర్మ వ్యాధులు, లెప్రసీ, పేగు పురుగులు, హేమోరాయిడ్స్, కామెర్లు, కడుపు పూతలకు వినియోగిస్తారు. ఇది అకాంతసి కుటుంబానికి చెందిన మొక్క. దీనిని ఇంగ్లీషులో ఆండ్రొగ్రాఫిస్ పానిక్యులేటా అని అంటారు.

తెల్ల కరక



శేషాచలంలో మాత్రమే అరుదుగా దొరికే ఈ తెల్లకరకను మూత్రవిసర్జన, వాపులు, యాంటిపైరేటిక్, ప్రక్షాళన, విరేచనాలు, పెప్టిక్ అల్సర్లు, మధుమేహం, వెనిరియల్ వ్యాధులు, దగ్గు, జలుబు, విరేచనాలు, పగుళ్లకు వాడతారు. కాంబ్రెటేసి కుటుంబానికి చెందిన ఈ మొక్కను ఆంగ్లంలో టెర్మినలియా పల్లిడా అని పిలుస్తారు. దీనిలో పండు భాగాన్ని వినియోగించి మందు తయారు చేస్తారు.

నక్కతోక



ఇది అకాంతసి కుటుంబానికి చెందిన మొక్క. నక్కతోక మొక్కలోని అన్ని భాగాలు పలు రకాల ఆయుర్వే మందులకు వినియోగిస్తారు. దీనిని ఆంగ్లంలో ఎక్బోలియం వైరైడ్ అంటారు. గౌట్, డైసూరియా, స్ట్రిక్చర్, కామెర్లు, మెనోరాగియా, రుమాటిజం. కణితుల నివారణకు ఉపయోగిస్తారు.

మొగిలి



పాండనేసి కుటుంబానికి చెందిన ఈ మొక్క ఆకులను పంటి నొప్పి, గొంతు ఇన్ఫెక్షన్, రుమాటిజం, మూత్ర విసర్జన, యాంటి వైరల్‌కు దీనిని వినియోగిస్తారు. దీనిని ఆంగ్లములో పాండనస్ అమరిల్లిఫోలియస్ అని అంటారు.

కప్పరిల్లాకు



ఈ ఆకుతో మూత్ర సంబంధిత వ్యాధులు, యోని ఉత్సర్గ, కోలిక్ మరియు డిస్పెప్సియా, కాలేయం, ఆస్తమా, బ్రోన్కైటిస్, జలుబు, దీర్ఘకాలిక దగ్గు పనితీరును ప్రేరేపిస్తుంది. ఇది లామియాసి కుటుంబానికి చెందిన మొక్క. దీనిని కోలియస్ అంబోనికస్ అని అంగ్లంలో పిలుస్తారు.

బ్రయోఫైలం



బ్రయోఫిలమ్ కలిసినం అని ఆంగ్లములో పేర్కొనే ఈ మొక్క క్రాసులేసి కుటుంబానికి చెందినది. దీని ఆకులను చర్మ సమస్యలు, రక్త ప్రసరణ, రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణకు దోహదపడుతాయి. ఇది శేషాచలంలో మాత్రమే లభించే ఔషధ మొక్క

చంపకము(మాను సంపంగి)



మాగ్నోలియాసీ కుటుంబానికి చెందిన ఈ మొక్కను అజీర్తి, వికారం, మూత్రపిండ వ్యాధులలో స్కాల్డింగ్, మహిళల నెలసరి నియంత్రణ, ఉన్మాదం, మతిమరుపు, అబార్టిఫేసియంట్(రూట్ జ్యూస్)కు వాడతారు. మిచెలియా చంపాకా అని ఆంగ్లంలో పిలుస్తారు.

భూ తులసి(విభూది పత్రి)



లామియాసి కుంటుబానికి చెందిన ఈ మొక్కను ఓసిమమ్ బాసిలికం అని అంగ్లంలో పిలుస్తారు. బెణుకులు, ఉబ్బసం, విరేచనాలు, బ్రోన్కైటిస్, గోనేరియా, నెఫ్రైటిస్, అంతర్గత పైల్స్ వంటి జబ్బులు నయం కావడానికి వినియోగిస్తారు.

జాలారి



ఈ వృక్షం తలకోన అడవుల్లో ప్రత్యేకంగా కనిపిస్తుంది. జలపాతానికి వెళ్లే మార్గంలో కనిపిస్తుంది. ఈ వృక్షాన్ని ఆలయ ధ్వజస్తంభాలకు వాడతారు. దీని చేవ అతిగట్టిగానూ ధృడంగానూ ఉంటుంది. ఈ చెట్టు ఆకులను కామెర్ల నివారణకు వినియోగిస్తారు.

కృష్ణ తులసి(తులసి)



లామియాసి కుటుంబానికి చెందిన ఈ మొక్క ఆకులు, కాండము, వేర్లను సాధారణ జలుబు, దగ్గు, బ్రోంకోస్పస్మ్, సాధారణ బలహీనత, ఒత్తిడి రుగ్మతలు, చర్మవ్యాధులు, గాయాలు, అజీర్ణం, వికారం వంటి సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిని అంగ్లంలో ఓసిమమ్ శాన్క్టమ్ అని పిలుస్తారు.

చిన్నబిక్కి



దీనిని ఆంగ్లములో గలినీయా రజినిపెరా అని పిలుస్తారు. ఇది రూజియేసా కుటుంబానికి చెందినది. దీని సమూలాన్ని పూత ద్వారా తేలుకాటుకు వాడతారు. బిక్కి చెట్టు శేషాచలంలోని చామల, దిన్నెల, కోడూరు, నాగపట్ల అటవీ ప్రాంతంలో విరివిగా దొరుకుతుంది.

బిల్లుడు



ఫ్లిండర్ సీయాసీ అనే ఈ బిల్లుడు జాతిని ఆంగ్లములో క్లోరోక్జిలాన్ అని పిలుస్తుంటారు. దీని బెరడు తీసి రసం తయారు చేసి చర్మవ్యాధులకు ఉపయోగిస్తారు. ఇది సాధారణంగా శేషాచల అటవీ ప్రాంతంలోని పాపవినాశనం, బాలపల్లి, రాజంపేట, భాకరాపేట, తలకోన అటవీ ప్రాంతంలో చూడవచ్చు.

రాజ వైద్యుల కట్టుమాత్రలు ఇక్కడి గుహల్లో..



ఈ ఫోటోలో కనిపిస్తున్నవి చూస్తే రాళ్లు అనుకుంటారు. కాదు ఇవి కట్టుమాత్రలు (సాధుడు మాత్రలు) అని సిద్ధవైద్యం చెబుతోంది. పురాతన కాలంలో రాజవైద్యులు శేషాచల గుహల్లో ఉంటూ అక్కడి ఆయుర్వేద మందులు తయారుచేసేవారు. 200ఏళ్ల ముందు రాజవైద్యులు తయారు చేసిన ఈ కట్టుమాత్రలను సాధువులు గుర్తించారు. లోహాలను, రసాయనాలను ఇక్కడ దొరికే వన మూలికా పసరుతో నూరి పుటం వేసి నాటు మందులు తయారు చేసేవారు. పూర్వం నాటు, మూలిక వైద్యానికి సంబంధించిన తాళ పత్ర గ్రంథాలు బయటపడినట్లు సాధువుల ద్వారా సమాచారం. హిమాలయాల్లో కూడా దొరకని అరుదైన మూలికలు ఈ శేషాచలం కొండల్లో దొరుకుతాయని మునులు అన్వేషణ సాగిస్తుంటారు.

శేషాచలంలో దొరికే మూలికలతో తరాలుగా వైద్యం



శేషాచల అటవీ ప్రాంతాల్లో దొరికే మూలికలు, ఔషధ మొక్కలతో ఆయుర్వేద వైద్యం అందిస్తున్నాం. ఈ విద్య మా పూర్వీకుల నుంచి మాకు వచ్చింది. ఇప్పుడు నా వయస్సు 74 సంవత్సరాలు. క్యాన్సర్ మొదలుకొని తలనొప్పి, ఆయాసం వంటి అనేక జబ్బులకు మూలికల ద్వారా నయం చేస్తాం. కట్టుమాత్రలు తయారు చేసేంత మహానిపుణులు ఇప్పుడు లేరు. మా నాన్న, తాత కాలంలో ఎక్కువగా ఈ నాటు వైద్యం ద్వారానే జబ్బులు నయం అయ్యేవి. దానికి సంబంధించి మూలికలు మన ప్రాంతంలోనే దొరుకుతాయి.

– రాజన్న, ఆయుర్వేద వైద్యులు, వెంకటగిరి

నాడు ఆరోగ్యం క్షీణిస్తే.. అడవులకే వెళ్లేవారు..

నాటి పూర్వీకుల కాలంలో ఆరోగ్యం క్షీణిస్తే అడవుల బాటపట్టడమే ఉత్తమంగా పరిగణించేవారని గ్రామీణ ప్రాంతాల్లోని పెద్దలు చెబుతున్నారు. తలనొప్పి, ఆయాసం, కీళ్లనొప్పులు వంటి జబ్బులతో బాధపడేవారు సమీప శేషాచల పర్వత శ్రేణి నుంచి వచ్చే జలపాతంలో స్నానాలు ఆచరించినా, ఇక్కడ వీచే గాలి పీల్చినా జబ్బులు మటుమాయం అవుతాయని చెప్పేవారు. శేషాచల తీర్థాలు వేర్లు, మూలికలు, ఔషధ మొక్కల నుంచి ఊట ద్వారా రావడం వల్ల వ్యాధులు నశించేగుణం ఈ నీళ్లకు ఉంటుందని చెబుతుంటారు.

శేషాచలం అణువణువూ ఉపయోగకరమే..



ఔషధ, వనమూలికలు ఎక్కడ దొరకనివి ఈ పర్వతాల్లోనే దొరుకుతాయని మునులు, సాధువులు, నాటువైద్యులను కలిసినప్పుడు అనేక అంశాలను చెప్పారు. శేషాచల విశేషాలపై దాదాపు 15ఏళ్లుగా అధ్యయనం చేస్తున్నాను. పూర్వీకులు, గ్రామీణులను నుంచి తెలుసుకొన్న ఎన్నో అంశాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. రాజవైద్యులు, మునులు, సిద్ధమునులు ఈ ప్రాంతంలో ఆయుర్వేద వైద్యం చేసేవారని తెలిసింది. శేషాచలం అడవుల పరిరక్షణ ఎంతో అవసరం. ఎన్నో చరిత్రలకు ఇక్కడ ఆనవాళ్లు ఉన్నాయి. శేషాచల పర్వతం అణువణువు మానవాళికి ఉపయోగకరమే.

– బాబ్జిరెడ్డి, శాస్త్రవేత్త, ఎస్వీ యూనివర్సిటీ

ప్రసూతి మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు



వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో ప్రసూతి మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం పలు శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మొదటగా జిల్లాలో 2022 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబర్ వరకు జరిగిన ప్రసూతి మరణాలకు సంబంధించి మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎం, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక సంస్కరణలు చేపట్టిందన్నారు. ప్రజలకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ సేవలను ప్రజలకు సకాలంలో అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ బృందం చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా డాక్టర్లు, ఆశా, ఏఎన్‌ఎం అంగన్‌వాడీ వర్కర్, ఇలా ప్రతి ఒక్కరు కీలక పాత్ర పోషించాలని సూచించారు. చిత్తూరు జిల్లా ప్రధాన ఆస్పత్రిలో పీడియాట్రిక్ వార్డులో వెంటిలేటర్లు లేదనే విషయం సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆ వార్డులో వెంటి లేటర్ల ఏర్పాటు చేయాలని డీసీహెచ్‌ఎస్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ ప్రకాశం, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ నాయక్, డీఐఓ రవిరాజు, డీపీఎంఓ శ్రీనివాసరావుతోపాటు సంబంధిత మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌పై ప్రత్యేక దృష్టి

స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలో నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లపై ప్రత్యేక దృష్టిపెట్టి, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ హరినారాయణన్ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లను ఆదేశించారు. ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు, జల్ జీవన్ మిషన్ పథకాల పురోగతిపై ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగజ్యోతితో కలసి సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి, పీఆర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈలు చంద్ర శేఖర్ రెడ్డి, నాగ జ్యోతి, సీపీఓ ఉమాదేవి, ట్రాన్స్‌కో ఎస్ఈ హరి బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

స్పెషల్ సమ్మరీ విడుదల చేశాం

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ విడుదల చేసినట్లు కలెక్టర్ హరి నారాయణన్ అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఇప్పటికే జాబితాలు ఇచ్చినట్లు వివరించారు. ప్రతి 1400 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆధార్ అనుసంధానానికి మార్చి 31 వరకు సమయం ఉందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే నామినేషన్ల రోజు వరకు స్వీకరిస్తామన్నారు. డీఆర్‌వో ఎన్.రాజశేఖర్ జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఎస్‌డిసి పర్వీన్, ఆర్డీవోలు శివయ్య సజన ఇతర తహసీల్దార్లతోపాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

42 కారుణ్య నియామకాలు

చిత్తూరు కలెక్టరేట్ : వృత్తికి గౌరవం తెచ్చేలా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరి నారాయణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం కారుణ్య నియామకాలు పొందిన వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు. గతంలో రవాణా శాఖలో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబీకులకు ఉద్యోగాలు ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ విధుల పట్ల చిత్తశుద్ధితో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసేలా పనిచేయాలని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆర్టీసీలో పని చేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులలో ప్రస్తుతం 42 మందికి నియామక పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. వీరిలో 11 మందికి వీఆర్వో గ్రేడ్ –2గా, ఇద్దరికి గ్రామ సర్వేయర్లుగా, 13 మందికి సబార్డినేట్లుగా, 8 మందికి వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లుగా, 8 మందికి పంచాయతీ కార్యదర్శులుగా నియామకపు ఉత్తర్వులను అందజేశారు.